Regd·No. H/NL 88

ఏడ్నిప్రతి 50 పైసలు

శుక్రవారం 2-12-1977

ఫోన్ : 1826
విచ్చేయండి!
వివాహాది శుభకార్యములకు
వలయు
ప్రెజెంటేషన్ ఆర్టికల్సు
లభించును.
జరీనా ఫ్యాన్సీస్
18, వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 47

త్వరపడండి
టెలివిజన్ ధరలలో
ఊహించని గొప్ప తగ్గింపు రేట్లు
OLD RATE Rs. 4,300 NEW RATE Rs. 3,600
(టెలివిజన్ మరియు వానికి కావలసిన పరికరములతో సహా)
ఎ. బి. టెలివిజన్
ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 55
జిల్లాకోర్టు ఎదుట - నెల్లూరు.



దివిసీమకాదు, దిక్కులేని శవాలసీమ! ఖావదేవరపల్లిలో కడుపు తరుక్కుపోయే ఒక విషాద దృశ్యం

# నట్టేట పుట్టిముంచారు మంత్రులు!

## ఆనం వెంకటరెడ్డి, చొక్కారావు, రంగారెడ్డి జనతాలో చేరుతారా?



"నా మంత్రివర్గానికి తుఫాను ప్రమాదంలేదు" అన్నాడు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు. రాజమల్లు రాజీనామామీద పత్రికలవారడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి యిచ్చిన జవాబిది. అవార్త సిరా అయినా ఆరలేదు; వెంగళరావు చెప్పకున్నట్లు ఆయన మంత్రివర్గానికి తుఫాను కాదు, ఉప్పెనే ముంచుకొచ్చిందా అని పిస్తున్నది.

మనమంత్రి ఆనం వెంకటరెడ్డి, ఆర్థిక మంత్రి పిడతల రంగారెడ్డి, వ్యవసాయ మంత్రి జవ్వాది చొక్కారావు, ఆరోగ్యమంత్రి పి. ధర్మారెడ్డి, కార్మికమంత్రి అంజయ్య తమ మంత్రిపదవులకు రాజీనామా యిచ్చారు. వీరితోటి తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి సంఘాధ్యక్షుడు జగన్నాధరావు, హైదరాబాదు నగర అభివృద్ధి సంఘాధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి తమ పదవులనుండి వైదొలగారు. ఇప్పుడో ఇంకొంతసేపట్లోనో (గురువారం సాయంత్రం వ్రాస్తున్న వార్త ఇది) మరొ ఇద్దరు మంత్రులు-శేషావతారం,





మహేంద్రనాథ్‌ల రాజీనామాలు కూడా ప్రకటితం కావచ్చు. కోస్తా ఆంధ్ర అభివృద్ధి సంఘాధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద రాజీనామావార్తకూడా మనం వినవచ్చు. ఇంకెవరెవరు ఈ జాబితాలో చేరతారో చూడవలసివుంది. ముఖ్యమంత్రి మాత్రం రాజీనామాలను వచ్చినవి వచ్చినట్టు ఆమోదించివేస్తున్నారు. దేవరాజ్ అర్సును తీసిపోవద్దన్నట్లుగా.

—తరువాత 7 వ పేజీలో

